జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 25 | జులై | 2026 ◆ పేజీలు : 5

## సింగరేణి విస్తరణకు ప్రజా ప్రభుత్వం పూర్తి మద్దతు

- రేర్ ఎర్త్ మినరల్స్ మైనింగ్‌లోకి సింగరేణి విస్తరించాలి
- సింగరేణి భవిష్యత్తుకు అండగా ప్రజా ప్రభుత్వం
- బొగ్గే కాకుండా.. కొత్త రంగాల్లోకి సింగరేణి విస్తరించాలి: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




**ఇల్లందు, జులై 24 (ప్రజా జ్యోతి)** సింగరేణిని కాపాడుకోవడానికి, బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ స్థాయికి విస్తరించడానికి ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం కొత్తగూడెంలోని సింగరేణికి కార్యాలయంలో సింగరేణి, జెన్ కో ఉన్నతాధికారులతో మిగతా 2 లో...


2 లో..

# పురిటిగడ్డపై... నిర్లక్ష్యమేలా?

- మొన్న కేంద్ర మంత్రి... నేడు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి
- కనీసం ఇల్లందు పేరు కూడా ప్రస్తావించని వైనం
- ఇల్లందు అభివృద్ధిపై మౌనంగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు
- పూసపల్లి ఓసీ భవిత వ్యంపై నీలినీడలు
- సింగరేణి కార్మికుల్లో పెరుగుతున్న ఆందోళన
- పురిటిగడ్డను మరవొద్దని ప్రజల విజ్ఞప్తి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలపై ఉత్కంఠ

రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యం కలిగిన ఇల్లందు ప్రాంతం అభివృద్ధి విషయంలో మాత్రం వరుసగా నిరాశే ఎదురవుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల జిల్లాకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తాజాగా పర్యటించిన రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఇద్దరూ తమ ప్రసంగాల్లో ఇల్లందు అభివృద్ధి, సింగరేణి సమస్యలు, పూసపల్లి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు అంశాలపై ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. సింగరేణి కార్మికుల సమస్యలు, ఉపాధి అవకాశాలు, కొత్త పరిశ్రమల ఏర్పాటు, మూతపడుతున్న గనుల పరిస్థితి, పూసపల్లి ఓసీ భవిష్యత్తు వంటి కీలక అంశాలపై స్పష్టత వస్తుందని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురైంది.

● ఇల్లందు, ప్రజాజ్యోతి

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం



### తనిఖీల్లో ట్రాక్టర్ స్వాధీనం.. కేసు నమోదు

**టేకులపల్లి,జూలై24, ప్రజాజ్యోతి:** అక్రమ ఇసుక రవాణాపై టేకులపల్లి పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. వరుస తనిఖీలతో అక్రమ రవాణాదారులకు చెక్ పెడుతున్న పోలీసులు, శుక్రవారం మధ్యాహ్నం తడికలపూడి క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించిన ప్రత్యేక వాహనాల తనిఖీల్లో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్య తండా గ్రామానికి చెందిన గుగులోత్ భద్రు (50) టీఎస్ 04 యూబి 1807 నంబర్ గల ట్రాక్టర్‌లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను ఇల్లందు వైపు తరలిస్తుండగా తనిఖీల్లో గుర్తించారు. వెంటనే ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ సందర్భంగా టేకులపల్లి ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణా, సహజ వనరుల దోపిడీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే అక్రమ రవాణాదారులపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అక్రమ ఇసుక రవాణా ను అరికట్టేందుకు పోలీసు శాఖ నిరంతర తనిఖీలు కొనసాగిస్తోం దని, ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి తమ పరిసరాల్లో ఇలాంటి కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ తిరుపతి విజ్ఞప్తి చేశారు.

# నేడు తొలి ఏకాదశి..

## శ్రీమహావిష్ణు ఆరాధనలో భక్తలోకం



- శ్రీమహావిష్ణు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలకు సర్వం సిద్ధం
- ఉపవాస దీక్షలు, విష్ణు సహస్రనామ పారాయణానికి విశేష ప్రాధాన్యం
- భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయాల్లో విస్తృత ఏర్పాట్లు
- తీర్థప్రసాదం, అన్నప్రసాద వితరణకు ప్రత్యేక ఏర్పాట్లు

**అన్నపురెడ్డిపల్లి, జూలై 25 (ప్రజాజ్యోతి):** తెలుగు సంప్రదాయంలో విశిష్ట స్థానం పొందిన తొలి ఏకాదశిని నేడు భక్తిశ్రద్ధలతో ఆచరించనున్నారు. శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైన ఈ పవిత్ర తిథిని పురస్కరించుకుని జిల్లాలోని శ్రీమహావిష్ణు, శ్రీలక్ష్మీనారాయణ, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. తొలి ఏకాదశి రోజున ఉపవాస దీక్ష ఆచరించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఆరాధిస్తే ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు, ఆధ్యాత్మిక పురోగతి కలుగుతాయని భక్తుల విశ్వాసం. తొలి ఏకాదశిని ఆషాఢ శుక్ల ఏకాదశిగా కూడా పిలుస్తారు. ఈ పవిత్ర తిథి నుంచి చాతుర్మాస్య దీక్షలు ప్రారంభమవుతాయి. ఈ కాలంలో దైవారాధన, జపం, ధ్యానం, పారాయణం, దానధర్మాలకు విశేష ప్రాధాన్యం ఉంటుంది. శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి ప్రవేశించే రోజుగా పురాణాలు పేర్కొనడంతో ఈ ఏకాదశికి ప్రత్యేక ఆధ్యాత్మిక విశిష్టత ఏర్పడింది. భక్తులు తెల్లవారుజామునే పవిత్ర స్నానాలు ఆచరించి శ్రీమహావిష్ణువుకు మిగతా 2 లో...

## నేడు తొలి ఏకాదశి..

(మొదటి పేజీ తరువాయి...)

తులసీ దళాలు, పుష్పాలతో ప్రత్యేక అర్చనలు నిర్వహిస్తారు. విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పఠనం, హరినామ సంకీర్తన, భజన కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనేక మంది భక్తులు రోజంతా ఉపవాస దీక్ష పాటించి, మరుసటి రోజు ద్వాదశి తిథిలో శాస్త్రోక్తంగా పారణ చేయడం ఆనవాయితీ.

ధర్మశాస్త్రాల ప్రకారం ఏకాదశి రోజున అన్నదానం, వస్త్రదానం, గోసేవ, తులసీ సేవ వంటి పుణ్యకార్యాలు చేయడం విశేష ఫలితాలను ఇస్తుందని పండితులు చెబుతున్నారు. కోపం, అసత్యం, పరుష వాక్యాలు, హింస వంటి వాటికి దూరంగా ఉండి దైవచింతనతో రోజంతా గడపాలని సూచిస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి భగవన్నామ స్మరణ, పారాయణం, ప్రార్థనలు నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక ప్రశాంతత లభిస్తుందని విశ్వసిస్తారు.

జిల్లాలోని విష్ణు ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, సహస్రనామార్చనలు, తులసీ అర్చనలు, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, భజనలు, హరికథలు, తీర్థప్రసాదం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక క్యూలైన్లు, తాగునీరు, విద్యుత్ వెలుగులు, పారిశుద్ధ్య ఏర్పాట్లు, భద్రతా చర్యలను ఆలయ కమిటీలు చేపట్టాయి.

ఆధ్యాత్మిక చింతన, ఉపవాస నియమాలు, దానధర్మాలు, దైవారాధనకు ప్రతీకగా నిలిచే తొలి ఏకాదశిని పురస్కరించుకుని జిల్లాలోని ఆలయాలు భక్తులతో కళకళలాడనున్నాయి. స్వామివారి దర్శనం కోసం ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు తరలివచ్చే అవకాశం ఉందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## నీట్ పేపర్ లీక్, విద్యార్థులపై లాఠీచార్జీకి నిరసనగా విద్యా సంస్థల బంద్‌కు మద్దతు

- ఎంఈఓకు కాంగ్రెస్ యూత్ నాయకుల వినతిపత్రం



**ఆళ్ళపల్లి, జూలై 24 (ప్రజా జ్యోతి)** నీట్ పేపర్ లీక్ ఘటనతో పాటు ఢిల్లీ లో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని ఖండిస్తూ దేశవ్యాప్తంగా చేపట్టిన విద్యా సంస్థల బంద్‌కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆళ్లపల్లి మండల యూత్ అధ్యక్షుడు వాసం శ్రీనాథ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మండల విద్యా శాఖ అధికారి (ఎంఈఓ) కొమరం శాంతారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై లాఠీచార్జీ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. విద్యార్థుల హక్కులను పరిరక్షిస్తూ, విద్యా రంగ సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వాసం శ్రీనాథ్, మండలోజు ప్రశాంత్, బొబ్బిలి జీవన్, నరెడ్ల సందీప్, శ్రీరామ్ సంపత్, సిరినోముల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పురిటిగడ్డపై... నిర్లక్ష్యమేలా?

- మొన్న కేంద్ర మంత్రి... నేడు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి
- కనీసం ఇల్లందు పేరు కూడా ప్రస్తావించని వైనం
- ఇల్లందు అభివృద్ధిపై మౌనంగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు
- పూసపల్లి ఓసీ భవితవ్యంపై నీలినీడలు
- సింగరేణి కార్మికుల్లో పెరుగుతున్న ఆందోళన
- పురిటిగడ్డను మరవొద్దని ప్రజల విజ్ఞప్తి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలపై ఉత్కంఠ

**రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యం కలిగిన ఇల్లందు ప్రాంతం అభివృద్ధి విషయంలో మాత్రం వరుసగా నిరాశే ఎదురవుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల జిల్లాకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తాజాగా పర్యటించిన రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఇద్దరూ తమ ప్రసంగాల్లో ఇల్లందు అభివృద్ధి, సింగరేణి సమస్యలు, పూసపల్లి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు అంశాలపై ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. సింగరేణి కార్మికుల సమస్యలు, ఉపాధి అవకాశాలు, కొత్త పరిశ్రమల ఏర్పాటు, మూతపడుతున్న గనుల పరిస్థితి, పూసపల్లి ఓసీ భవిష్యత్తు వంటి కీలక అంశాలపై స్పష్టత వస్తుందని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురైంది.**

- ఇల్లందు, ప్రజాజ్యోతి

ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు ఈ విషయాలపై స్పందించాలని కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన హామీలు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. కాగా గత కొన్ని రోజుల క్రితం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా పలు ఏరియాలలో పర్యటించారు. ఆ సమయంలో సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు భవిష్యత్తు విషయంలో ఎలాంటి అధికారిక చేయలేదని తెలుస్తుంది. అదేవిధంగా ఈనెల 24న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి సైతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు ఏరియాలతో పాటు ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి ఏరియాలలో పర్యటించి కొత్తగూడెంలో సింగరేణి, ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సమయంలో కూడా ఇల్లందు ఏరియా భవిష్యత్తు, పూసపల్లి ఓసి గురించి మాట్లాడకపోవడంతో కార్మికులు కొంత నిరుత్సాహానికి గురైనట్లు సమాచారం.

### ››› ఇల్లందు అభివృద్ధి ఎటు...?

ఒకప్పుడు సింగరేణి అభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలిచిన ఇల్లందు ప్రస్తుతం అభివృద్ధి కార్యక్రమాల్లో వెనుకబడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి అవసరమని స్థానికులు కోరుతున్నారు.

### ››› పూసపల్లి ఓసీపై అనిశ్చితి?

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో నూతన పూసపల్లి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు భవిష్యత్తుపై స్పష్టత లేకపోవడంతో కార్మికులు, నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

### ››› కార్మికుల ఆవేదన!

సింగరేణి సంస్థలో ఉద్యోగ భద్రత, కొత్త నియామకాలు, మూతపడుతున్న గనుల స్థానంలో ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కార్మికులు కోరుతున్నారు. ఇల్లందు అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని ప్రజలు, ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. పురిటిగడ్డకు తగిన ప్రాధాన్యం కల్పించి అభివృద్ధి బాట పట్టించాలని కార్మికులు, ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణి విస్తరణకు ప్రజా ప్రభుత్వం పూర్తి మద్దతు

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడు తూ సింగరేణి అభివృద్ధి కోసం ప్రభు త్వం తలుపులు 24 గంటలూ తెరిచే ఉంటుందని భరోసా కల్పించారు. రాబోయే 15 – 20 ఏళ్లలో ఇంధన రంగం స్వరూప స్వభావాలు పూర్తిగా మారబోతున్నాయన్నారు. సోలార్, పంప్డ్ స్టోరేజ్, విండ్, హైడ్రోజన్, రేర్ ఎర్త్ మినరల్స్, బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు పెరిగితే, క్రమంగా థర్మల్ విద్యుత్ మరియు బొగ్గు వినియోగం తగ్గే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కేవ లం బొగ్గు తవ్వకాలకే పరిమితం కా కుండా ప్రత్యామ్నాయాల వైపు చూడాలని సూచించారు. తెలంగాణకు సింగరేణి ఆత్మవంటిదని, 130 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. గతంలో ఉత్పత్తి రంగంలో సింగరేణిది ఏకఛత్రాధిపత్యం ఉండేదన్నారు. ఏ ధర నిర్ణయిస్తే, ఆ ధరకే వినియోగదారులు బొగ్గును కొనుగోలు చేసేవారని గుర్తు చేశారు. నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, ప్రైవేటీకరణ విపరీతంగా పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల బహిరంగ వేలం విధానాన్ని తీసుకురావడంతో అనేక ప్రైవేట్ సంస్థలు రంగంలోకి వచ్చాయని పేర్కొన్నారు. దీనితో ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ వారితో పోటీపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రైవేట్ సంస్థలతో నాణ్యత, నిర్వహణా వ్యయాన్ని తగ్గించుకోవడం, ఉత్తమ సేవల్లో పోటీపడి సింగరేణి స్థానాన్ని నిలబెట్టుకోవాలన్నారు. సింగరేణి ఉత్ప త్తి చేసే బొగ్గు నాణ్యత విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని, తవ్వకాల సమయంలో బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా కఠినంగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. బొగ్గు శుద్ధీకరణకు సమర్థవంతంగా నిర్వహించాలని, వేర్వేరు గ్రేడ్ల బొగ్గును సరైన నిష్పత్తిలో బ్లెండింగ్ చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించాలన్నా రు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ముందుచూపు, సుదీర్ఘ ప్రణాళికలు లేకపోవడం వల్ల సింగరేణి.. వేలంలో పాల్గొని నూతన బొగ్గు బ్లాకులను పొందకలేక పోయిందన్నారు. భద్రాద్రి, యాదాద్రి వంటి థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంలో సరైన ప్రణాళికలు రూపొందించలేదని, వాటికి అవసరమయ్యే బొగ్గు బ్లాకులను కేటాయించుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ఒడిశాలోని నైనీ బ్లాక్, తాడిచర్ల–2 ప్రాజెక్టులపై ఉన్న భూసేకరణ, అటవీ అనుమతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వేగవంతం చేసి పరిష్కరించిందని తెలిపారు. సింగరేణి అనేది కేవలం ఒక వ్యాపార సంస్థ మాత్రమే కాదని, వేలాది మంది కార్మిక కుటుంబాల జీవితమన్నారు. సంస్థ లాభాల్లో ఉంటేనే కార్మికుల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని, ప్రతి గని, మైన్ స్థాయిలో మేనేజ్‌మెంట్, కార్మిక సంఘాలు ప్రతి కార్మికుడితో ఓపెన్ చర్చలు ప్రారంభించాలని పేర్కొన్నారు. సంస్థ మనుగడకు తీసుకోవాల్సిన చర్యలపై వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి అందరిని భాగస్వాములను చేస్తూ ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. రాబోయే 15 – 20 ఏళ్లలో ఇంధన రంగం విపరీతంగా మారబోతోందన్నారు. సోలార్, పంప్డ్ స్టోరేజ్, విండ్, హైడ్రోజన్, రేర్ ఎర్త్ ఆధారిత బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలు పెరిగే అవకాశం ఉందని, ఇవి పెరిగితే థర్మల్ విద్యుత్, బొగ్గు వినియోగం తగ్గే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయాల వైపు చూడాలని అధికారులకు సూచించారు. సెమీకండక్టర్స్, చిప్స్, ఈవీ బ్యాటరీల తయారీకి అవసరమైన లిథియం, కోబాల్ట్ వంటి అరుదైన ఖనిజాల మైనింగ్ రంగానికి సింగరేణి విస్తరించాలన్నారు. ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా వంటి దేశాల్లో క్రూషియల్ మినరల్స్ వేలంలో సింగరేణి పాల్గొనాలని సూచించారు. సింగరేణి వద్ద దశాబ్దాల అనుభవం కలిగిన నిపుణులైన ఇంజనీర్లు, మైనింగ్ కార్మికులు ఉన్నారని, ఈ అపారమైన మానవ వనరులను అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టులకు ఉపయోగించాలన్నారు. ఇకపై బోర్డు సమావేశాలు కేవలం రొటీన్ పరిపాలనా అంశాలకే పరిమితం కాకుండా, సంస్థ విస్తరణ, రాబోయే 10 ఏళ్ల రోడ్‌మాప్‌పై సుదీర్ఘంగా చర్చించాలని అధికారులకు సూచించారు. కార్పొరేట్ సంస్థల మాదిరిగా టైమ్ లైన్ క్యాలెండర్ పెట్టుకుని లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**చర్ల, జూలై 24:(ప్రజా జ్యోతి ):** బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదిన వేడుకలను చర్ల బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుమారు 100 మంది రోగులకు బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి, పారిశ్రామిక రంగ విస్తరణ, ఐటీ రంగ ప్రగతి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రపంచస్థాయి ఐటీ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. సుస్థిర పాలన, ప్రజా సంక్షేమం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తూ దేశవ్యాప్తంగా యువ నాయకులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ మార్గదర్శకంలో పార్టీ రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, తోటపల్లి మాధవ రావు, దినసరపు భాస్కర్ రెడ్డి, పంజా రాజు, కాకి అనిల్, కొంబత్తిని రాంబాబు, గోరింట్ల వెంకటేశ్వర రావు, బొజ్జ సాయి ప్రణయ్ (బాచి), బేతంచర్ల నర్స వేణి, ఉప్పరిగూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మి, పెద్దమునీలేరు సర్పంచ్ బెండబోయిన సుహాసిని, తేగడ సర్పంచ్ మురళి, పాశిగంటి సంధ్య, పాశిగంటి సంతోష్, కవ్వాల రాము, సింగ సంతోష్, రావుల కిషోర్, ఎడ్ల రామదాసు, తెల్లం లక్ష్మీనారాయణ, మామిడి రాజు, బట్ట కొమరయ్య, గుమ్మల నరేంద్ర, గుమ్మల సత్యనారాయణ, దుబ్బ సమ్మయ్య, సాదిక్, గాదంశెట్టి కిషోర్, సృజన్, కుకడపు సాయి, ఎర్రావుల ప్రేమ్, వంకాయల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజ్‌ను ప్రశ్నిస్తున్న విద్యార్థులపై పోలీసు చర్యలను ఖండించిన వామపక్ష విద్యార్థి సంఘాలు




**టేకులపల్లి, జూలై 24,ప్రజాజ్యోతి:** నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం పోలీసులతో బలప్రయోగం చేయించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ నాయకులు ఖండించారు. శుక్రవారం టేకులపల్లి ప్రధాన కూడలిలో, కొత్తగూడెం–ఇల్లెందు రహదారిపై వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వి. విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జె. గణేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కిషోర్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజ్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జంతర్‌మంతర్‌లో శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం వంటి చర్యలు ప్రజాస్వామ్య హక్కుల పై దాడేనని విమర్శిం చారు. పేపర్ లీకేజీకి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, న్యాయం కోరుతున్న విద్యార్థులపైనే దాడులు చేయడం కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రశ్నార్థకం చేస్తోందన్నారు.నీట్ పేపర్ లీకేజీ అంశంలో నిజాలు బయటకు రాకుండా విద్యార్థుల ఉద్యమాన్ని దారి మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.లీకేజీకి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని,విద్యార్థుల ఆందోళన కు పరిష్కారం చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.లేకపోతే దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు మరింత ఉధృతమ య్యే అవకాశముందని హెచ్చరిం చారు.ప్రజాస్వామ్యా న్ని పరిరక్షిం చే బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, విద్యార్థి సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమం లో పీడీఎస్‌యూ మండల అధ్యక్షురాలు రాజేశ్వరి, నాయ కులు ఉష,దీపిక,లోకేష్, భార్గవ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం- ప్రత్యామ్నాయ పంట ప్రణాళికపై రైతులకు అవగాహన

- గంగారంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో క్షేత్ర సందర్శన





**టేకులపల్లి,జూలై 24, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని గంగారం గ్రామంలో శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఆధ్వర్యంలో మొక్కజొన్న, పత్తి పంటల నిర్ధారణ క్షేత్ర సందర్శనతో పాటు ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నా య (కాంటింజెన్సీ) పంట ప్రణాళికపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కేవీకే సీనియర్ శాస్త్రవేత్త & హెడ్ డా. టి. భరత్ మాట్లాడుతూ,ఎల్ నినో పరిస్థితుల కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉండటంతో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సాగు చేయాల్సిన ప్రత్యామ్నాయ పంటలు, పంటల ఎంపిక, నీటి వినియోగం, సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. అనంతరం శాస్త్రవేత్తల బృందం మొక్కజొన్న, పత్తి పొలాలను సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించింది. మొక్కజొన్న పంటలో ఫాల్ ఆర్మీవార్మ్ ఉధృతి, కలుపు మొక్కల సమస్యను గుర్తించి, వాటి నివారణకు అనుసరించాల్సిన సమగ్ర యాజమాన్య చర్యలను వివరించింది. అలాగే పత్తి పంటలో రసం పీల్చే పురుగుల (సకింగ్ పెస్ట్స్) ఉధృతి కనిపించడంతో, వాటి నివారణకు అనువైన పురుగుమందులు, కలుపు నివారణ మందుల వినియోగంపై సాంకేతిక సూచనలు అందించారు.రైతులకు మొక్కజొన్న పంటలో కలుపు నివారణ కోసం అవసరమైన హెర్బిసైడ్లు, అలాగే సమగ్ర పురుగు నిర్వహణలో భాగంగా నీలం, పసుపు రంగు స్టిక్కీ ట్రాప్ లు పంపిణీ చేశారు. వీటి వినియోగం ద్వారా పురుగుల ఉధృతిని ప్రారంభ దశలోనే గుర్తించి సమర్థవంతంగా నియంత్రించవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతులు అనుసరిస్తే పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని, కృషి విజ్ఞాన కేంద్రం అందించే సాంకేతిక సూచనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శాస్త్రవేత్తలు పిలుపునిచ్చారు.

## విద్యే విజయానికి బాట



**చర్ల, జూలై 24(ప్రజా జ్యోతి ):** విద్య మనిషి జీవిత గమనాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన సాధనమని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత సంఘటనా కార్యదర్శి వేముక ఆంజనేయులు అన్నారు. చర్ల నివాసి ప్రస్తుతం ఖమ్మంలో నివాసముంటున్న పగడాల విజయ్ కుమార్–కవిత దంపతుల కుమారుడు, కెనడాలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న పగడాల శ్రీహర్ష జన్మదినాన్ని పురస్కరించుకుని వనవాసీ కళ్యాణ పరిషత్ కి, శబరి బాలికా విద్యార్థి నిలయాలకు అర క్వింటా బియ్యం, ఒక పూట భోజన ఏర్పాటుతో పాటు టూత్ పేస్టులు, టూత్ బ్రష్ లు, పండ్లను అందజేశారు. కొమరం భీం విద్యార్థి నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంజనేయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య ద్వారానే జీవితానికి సార్థకత చేకూరుతుందని ప్రతి విద్యార్థి చదువుపై పూర్తి దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.వనవాసీ విద్యార్థి నిలయాల్లో విద్యార్థులు పాటిస్తున్న క్రమశిక్షణ నిర్వహణ దాతలను ఆకట్టుకుంటోందని అందువల్లే అనేక మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు . సంస్థ అవసరాలను తీర్చేందుకు దాతలు చూపుతున్న చొరవ సమాజానికి ఆదర్శమని అన్నారు.వనవాసీ కళ్యాణ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్ మాట్లాడుతూ గిరిజనుల సమగ్ర అభ్యున్నతే సంస్థ ప్రధాన లక్ష్యమని చెప్పారు. దేశవ్యాప్తంగా బాల, బాలికల కోసం అనేక వసతి గృహాలను నిర్వహిస్తూ విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి విలువలను పెంపొందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ సహాయం లేకుండా పూర్తిగా దాతల సహకారంతోనే సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గిరిజన విద్యాభివృద్ధి కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిలయ కమిటీ సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, కొమరం భీం నిలయ ప్రముఖ్ ఆకుల సాంబయ్య, శబరి బాలికా నిలయ ప్రముఖ్ వరలక్ష్మి, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ సన్నాహక సమావేశం



**చర్ల, జూలై 24 (ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ఐదు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోట దేవి ప్రసన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు తదితరులు హాజరుకానున్నట్లు వెల్లడించారు.అందువల్ల చర్ల మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో చర్ల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మచ్చా రాజా, ఉపాధ్యక్షుడు కోడిరెక్కల నాగరాజు, టీపీసీసీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విభాగం లీగల్ సెల్ అధ్యక్షుడు వందే నరసింహమూర్తి, జనరల్ సెక్రటరీ చెన్నం పవన్, మండల ప్రచార కార్యదర్శి చల్లా పవన్ కుమార్, గుండ్ల రంజిత్, బట్ట బాలకృష్ణ, మేడి స్వరూప్, బాలరాజు, జయరాం, శ్రీను, సుబ్బారావు, పూసం సోమరాజు, మచ్చా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు

- విద్యార్థులు, రోగులకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ



**టేకులపల్లి,జూలై 24 ప్రజాజ్యోతి:** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని టేకులపల్లి మండలంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం టేకులపల్లి మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో టేకులపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, ముత్యాలంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలవడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు, జిల్లా నాయకులు భూక్య దల్‌సింగ్, టేకులపల్లి సర్పంచ్, మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, మాజీ ఎంపీటీసీ జాలాది అప్పారావు, జిల్లా నాయకులు బానోత్ రామా, ఉద్యమకారులు తేజావత్ రవి నాయక్, కుమ్మరి కిరణ్ కుమార్, రాంపురం సర్పంచ్ బర్మావత్ శివ నాయక్, మహిళా మండల అధ్యక్షురాలు ఆమెడ రేణుక, నాగభూషణం, స్వరూప, లఖపతి, నామాల భిక్షం, యువజన మండల ప్రధాన కార్యదర్శి బుర్రి వెంకటేశ్, మాజీ సర్పంచ్ సురేందర్ నాయక్, బానోత్ రవి, ముచ్చ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు.. రోగులకు పండ్లు,బ్రెడ్ల పంపిణీ



**బూర్గంపహాడ్,జూలై24 (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం సారపాక టౌన్‌లో పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. సారపాక టౌన్ నాయకులు కొనకంచి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, బీఆర్టీయు అధ్యక్షులు సానికొమ్మ శంకర్ రెడ్డి, పూర్ణ, చైతన్య,బెజ్జంకి కనకాచారి, రవికుమార్,మణికంఠ, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన బీఆర్ఎస్ శ్రేణులు

**దమ్మపేట,జూలై. 24(ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం దమ్మపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటారు. బీఆర్ఎస్ నాయకులు దారా రమేష్, రూపా రాంబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలతోనే భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావ



రణం అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల లక్ష్మీనారాయణ, పసుమర్తి కుసుమాంబతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

- దమ్మపేటలో బీఆర్ఎస్ శ్రేణుల సందడి..
- ప్రజాసేవే కేటీఆర్‌కు నిజమైన శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే మెచ్చా





**దమ్మపేట,జూలై. 24(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల కేంద్రంలో రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని, పారిశ్రామిక రంగం, ఐటీ, పురపాలక శాఖల్లో ఆయన చేపట్టిన సంస్కరణలు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాయని అన్నారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేసే నాయకుడిగా కేటీఆర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు.అనంతరం సేవా కార్యక్రమాల్లో భాగంగా దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలే నాయకులకు నిజమైన జన్మదిన వేడుకలని ఆయన అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దొడ్డ రమేష్, దారా యుగంధర్, దారా మల్లికార్జునరావు, రావుల శ్రీను, అంకథ ఉమా మహేశ్వరరావు, దేవరాలపల్లి అజయ్ కుమార్, జలగం వాసు, అబ్దుల్ జిన్నా, మాజీ ఎంపీపీ సున్నం లలిత, గాజుబోయిన యేసుబాబు, యార్లగడ్డ శ్రీను, సర్పంచ్ యాట్ల రాందాస్, కొమరం సుశీల, తోగర్త అనిత, మాజీ సర్పంచ్ మొగిలి కృష్ణ, ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు దారా రాము, బుడే, కాసిని శ్రీను, రెడ్డిమల్ల నాగయ్య, యలమంచి చంద్రశేఖర్, దండాబత్తుల కాంతారావు, మద్దెల పుల్లారావు, పాశం ప్రసాద్, వల్లేపు నాగేశ్వరరావు, గుడిపూడి రవి, గొర్రెపాటి వెంకటేశ్వరరావు, కౌలురి నాగయ్య, గుమ్మడపు విష్ణు, మండవ సత్య, మోరంపూడి జయప్రసాద్, కోర్స వెంకటేష్, వాసం పండు, వెలుగోటి మహేష్, కౌలురి ఏసు, వాడపల్లి ఆనందరావు, బి. శ్రీను, గణేష్, సాయి, కందుకూరి రాంబాబు, సున్నం నరేంద్ర, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

- రెండు ట్రాక్టర్లతో బ్లీచింగ్ పౌడర్ చల్లింపు
- సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు





**దమ్మపేట, జూలై. 24 (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల కేంద్రంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని మురుగు కాలువలు, బావులు, నీరు నిల్వ ఉండే ప్రాంతాలు, దోమలు అధికంగా ఉండే ప్రదేశాల్లో రెండు ట్రాక్టర్ల ద్వారా విస్తృతంగా బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ కార్యక్రమాన్ని దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి బండి అనంత్ కుమార్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, దోమల నివారణ చర్యలను అనుసరించడం ద్వారా సీజనల్ వ్యాధులను సమర్థంగా నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**ములకలపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని ములకలపల్లి, జగన్నాథపురం, పూసుగూడెం, మంగపేట, తిమ్మంపేట, తదితర ప్రధాన కూడళ్లలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ములకలపల్లి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జగన్నాథపురంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఇనుగంటి రాము ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి టపాసులు కాల్చి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్నాథపురం మాజీ సర్పంచ్ గడ్డం భవాని, నథానియల్, నందమూరి సురేష్, తాటి ప్రవీణ్, షేక్ షోహెల్, యాదగిరి, కర్నాటి రమేష్, పెద్దిరాజు, పజ్జూరి కృష్ణ, ప్రశాంత్, పలగాని చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ శ్రేణులు





**ఆళ్ళపల్లి,జూలై 24(ప్రజా జ్యోతి)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆళ్లపల్లి మండల కేంద్రంలో మర్కోడు బొడ్రాయి సెంటర్‌లోను శుక్రవారం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి బాణా సంచాలు పేల్చి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రజాసేవా కార్యక్రమాలు, తెలంగాణ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పాయం నర్సింహారావు. రామయ్య. ఎల్ల గౌడ్ అంజయ్య. రవి.వెంకన్న.రాంబాబు జగన్ సత్యం. నరసింహారావు వెంకటేశ్వర్లు.చిరంజీవి. సమ్మయ్య. రమేష్.షేక్ బాబా, సయ్యద్ ఆరీఫ్, ఆదామ్, మిరియాల చింటూ, ప్రవీణ్, ఖయ్యూం, వెంకన్న, మధు, తౌహీద్, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**ఇల్లందు, జులై 24 (ప్రజా జ్యోతి)**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యుడు కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్) జన్మదిన వేడుకలను 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య పిలుపు మేరకు వార్డు శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గురువారం వార్డు కౌన్సిలర్ దండు సార య్య స్వగృహంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, కేటీఆర్ ఉన్నత పదవిలో ఉండాలని ఆకాంక్షించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరు పట్ల రాష్ట్ర ప్రజలు నిరుత్సాహంతో ఉన్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజబోయిన వెంకటేష్, మేకల నగేష్‌తో పా టు వార్డు ప్రజలు, యూత్ సభ్యులు, దండు సారయ్య అభిమానులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతానికి కాంగ్రెస్ కార్యాచరణ

- **ఐదు మండలాలకు ఇన్‌చార్జిల నియామకం..**
- **100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసిన బీఎల్ఏకు ఎమ్మెల్యే సత్కారం**





**దమ్మపేట,జూలై.24(ప్రజాజ్యోతి):** అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన శుక్రవారం గండుగులపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఐదు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో కార్యాచరణ రూపొందించేందుకు మండలాల వారీగా జిల్లా నాయకులను ఇన్‌చార్జిలుగా నియమించారు. శ్వారావుపేట మండలానికి జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, దమ్మపేటకు తాండ్ర ప్రభాకర్, ములకలపల్లికి మద్దిశెట్టి సత్యప్రసాద్, అన్నపురెడ్డిపల్లికి కోల లక్ష్మీనారాయణ, చంద్రుగొండకు తుమ్మ రాంబాబులను బాధ్యతలు అప్పగించారు. అలాగే దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసిన 106వ బూత్ బీఎల్ఏ స్వర్ణాల శ్రీనివాసరావును ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శాలువాతో ఘనంగా సత్కరించారు. చంద్రుగొండ మండల కోఆర్డినేటర్, బీఎల్ఏల మేడరాజుల దిలీప్‌ను కూడా ఇదే సందర్భంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయడం ప్రతి నాయకుడు, బీఎల్ఏ బాధ్యత అని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హ ఓటరు జాబితాలో పేరు ఉండేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని సూచించారు. బూత్ స్థాయిలో ఎలాంటి లోపాలు లేకుండా డిజిటలైజేషన్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని, ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన దరఖాస్తులను పూర్తి చేయించాలని ఆదేశించారు.మొద్దులగూడెం గ్రామంలో 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసిన బీఎల్ఏ స్వర్ణాల శ్రీనివాసరావు, చంద్రుగొండ మండల కోఆర్డినేటర్ మేడరాజుల దిలీప్‌ను అభినందించిన ఎమ్మెల్యే, అదే స్ఫూర్తితో మిగిలిన బీఎల్ఏలు, పార్టీ నాయకులు పనిచేసి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించి అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్షులు, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తాండ్ర వినోద్‌రావు జన్మదిన వేడుకలు

- **కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన బీజేపీ శ్రేణులు**



**దమ్మపేట,జూలై.24(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర నాయకుడు, ఖమ్మం లోక్‌సభ మాజీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు జన్మదిన వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తంబళ్ల రవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేస్తూ వినోద్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తాండ్ర వినోద్‌రావు పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన మరింత సేవలందించాలని, ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కారం రత్నకుమారి, బీజేపీ సీనియర్ నాయకులు దారా నాగేశ్వరావు, పసుమర్తి పుల్లారావు, గూడా ముత్యాలరావు, పూచి ప్రసాద్, సత్యనారాయణ, శ్రీనివాసరావు, గంటా నాగు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన విద్యాసంస్థల బంద్



**ములకలపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి):** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ములకలపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని అన్నారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) పనితీరుపై సమగ్ర విచారణ జరిపి, అవసరమైన సంస్కరణలు చేపట్టాలని కోరారు. ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై జరిగిన పోలీసుల చర్యలను ఖండిస్తూ, వాటిపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి నైతిక బాధ్యత వహించాలని, విద్యార్థుల సమస్యల పరిష్కారం వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగచైతన్య, సంజయ్, శేఖర్, శరత్‌కుమార్, గోపిక, అక్షర, అలాగే ఏఐఎస్ఎఫ్ నాయకులు నిఖిల్ తేజ, శ్రీహర్ష, అఖిల్, చిన్ని, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మద్దతుగా బీఆర్ఎస్ నిరసన ర్యాలీ

**బూర్గంపహాడ్,జూలై24 (ప్రజా జ్యోతి):** ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సారపాక ప్రధాన కూడలిలో నిరసన ర్యాలీ నిర్వహించారు.పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు నిర్వహించిన ఈ ర్యాలీలో బూర్గంపాడు మాజీ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ, నీట్ పరీక్ష పత్రాల లీకే జీ అంశంపై ఆందోళన చేపట్టిన విద్యార్థులపై లాఠీచార్జి చేయడం, నిరసనలను అణచివేసే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు.ర్యాలీలో బీఆర్ఎస్ మండల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

